జర్నలిజంలో పీజీ తర్వాత...

బీఏ (హిస్టరీ, ఎకనామిక్స్, పాలిటీ) పూర్తిచేశాను. ఎంఏ జర్నలిజంలో పీజీ చేద్దాం అనుకుంటున్నాను. దీని తర్వాత ఉండే ఉన్నతోద్యోగ వకాశాలేమిటి?
- పి.సాంబశివారెడ్డి

■ జర్నలిజంలో పీజీ చేసినవారికి పత్రికా రంగంలో, టీవీ సంస్థల్లో మాత్రమే కాకుండా అడ్వర్టయిజింగ్, చలనచిత్ర, బోధన రంగాల్లోనూ, స్వచ్ఛంద సేవాసంస్థల్లోనూ ఉద్యోగావకాశాలు ఉంటాయి. ఎంఏ జర్నలిజం చదివితే పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్, కంటెంట్ రైటర్, ఈవెంట్ మేనేజర్, సోషల్ మీడియా ఎగ్జిక్యూటివ్, డిజిటల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్, కంటెంట్ ఎడిటర్, రేడియో/ వీడియో జాకీ, పొలిటికల్ క్యాంపైన్ ఎగ్జిక్యూటివ్, మీడియా ప్రొడ్యూసర్, ఎడిటర్, డైరెక్టర్ హోదాల్లో ఉద్యోగాలు చేయొచ్చు. జర్నలిజం కోర్సులో మీరు చదివిన స్పెషలైజేషన్ ఆధారంగా కూడా వివిధ రంగాలనూ, ఉద్యోగాలనూ ఎంచుకొనే వీలుంది. సాంకేతిక రంగంపై ఆసక్తి ఉంటే సౌండ్ ఇంజినీర్, టెక్నికల్ కమ్యూనికేషన్ ఎక్స్‌పర్ట్, వెబ్ డిజైనర్, సౌండ్ మిక్సర్, సౌండ్ రికార్డిస్ట్, యానిమేషన్ స్పెషలిస్ట్, గ్రాఫిక్ డిజైనర్‌గా స్థిరపడొచ్చు. జర్నలిజం రంగంలో రాణించాలంటే కమ్యూనికేషన్ సామర్థ్యాలు, నెట్ వర్కింగ్, ప్రాబ్లమ్ సాల్వింగ్, కాన్‌ఫ్లిక్ట్ రిజల్యూషన్, ఐటీ స్కిల్స్, క్రియేటివిటీ, ఇంటర్ పర్సనల్ స్కిల్స్, జనరల్ నాలెడ్జ్‌పై మంచి పట్టు అవసరం.
- ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

నోటిఫికేషన్స్

ప్రవేశాలు

ఎన్ఐఏఎం, జైపుర్‌లో పీజీడీఎం

రాజస్థాన్ రాష్ట్రంలోని జైపుర్ కేంద్రంగా నిర్వహిస్తున్న చౌధరీ చరణ్‌సింగ్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ మార్కెటింగ్ (ఎన్ఐఏఎం) 2023-2025 విద్యా సంవత్సరానికి అగ్రి బిజినెస్ మేనేజ్‌మెంట్ పీజీ డిప్లొమా ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం: 120 సీట్లు
అర్హత: కనీసం 50% మార్కులతో బ్యాచిలర్ డిగ్రీ (అగ్రికల్చర్ సైన్సెస్ లేదా తదితర విభాగాలు)తో పాటు క్యాట్-2022 లేదా సీమ్యాట్-2023 స్కోరు. **రిజిస్ట్రేషన్ ఫీజు:** రూ.1200 (ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.600) **ఎంపిక:** క్యాట్/ సీమ్యాట్ స్కోరు, డైవర్సిటీ ఫ్యాక్టర్, గ్రూప్ డిస్కుషన్, ఎస్సే రైటింగ్, పర్సనల్ ఇంటర్వ్యూ, పని అనుభవం ఆధారంగా. **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** 28-02-2023. **వెబ్‌సైట్:** https://ccsniam.gov.in/

ట్రిపుల్ ఐటీలో పీజీ, పీహెచ్‌డీ

హైదరాబాద్‌లోని ట్రిపుల్ ఐటీ.. పీజీ, పీహెచ్‌డీ ప్రోగ్రాంలో ప్రవేశానికి సంబంధించి పోస్ట్ గ్రాడ్యుయేట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (పీజీఈఈ) నిర్వహిస్తోంది.
1. ఎంటెక్
విభాగాలు: కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ, ప్రొడక్ట్ డిజైన్ అండ్ మేనేజ్‌మెంట్, కంప్యూటర్ ఎయిడెడ్ స్ట్రక్చరల్ ఇంజినీరింగ్.
2. మాస్టర్ ఆఫ్ సైన్స్ బై రిసెర్చ్(ఎంఎస్)
విభాగాలు: కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్, సివిల్ ఇంజినీరింగ్, బయోఇన్ఫర్మేటిక్స్.
3. పీహెచ్‌డీ
విభాగాలు: కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్, సివిల్ ఇంజినీరింగ్, బయోఇన్ఫర్మేటిక్స్, కంప్యూటేషనల్ లింగ్విస్టిక్స్, కంప్యూటేషనల్ నేచురల్ సైన్సెస్, స్పేషియల్ ఇన్ఫర్మేటిక్స్, కాగ్నిటివ్ సైన్స్, హ్యూమన్ సైన్సెస్.
అర్హత: సంబంధిత విభాగంలో డిగ్రీ, పీజీ, ఎంఫిల్.
దరఖాస్తు రుసుము: రూ.2500. **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** 31-03-2023. **పరీక్ష తేదీ:** 06-05-2023.
ఎంఎస్ ప్రోగ్రాం ఇంటర్వ్యూలు: 07, 08-06-2023.
పీహెచ్‌డీ ప్రోగ్రాం ఇంటర్వ్యూలు: 09, 10-06-2023.
వెబ్‌సైట్: https://pgadmissions.iiit.ac.in/pgee/

ఉద్యోగాలు

ఐఐజీ-నవీ ముంబయిలో ప్రాజెక్ట్ అసిస్టెంట్లు

నవీ ముంబయిలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ జియోమ్యాగ్నటిజం (ఐఐజీ) 21 ప్రాజెక్ట్ అసిస్టెంట్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: బీఈ/ ఎంఎస్సీ/ ఎంటెక్
వయసు: 28-32 ఏళ్లు.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 28.02.2023.
వెబ్‌సైట్: https://iigm.res.in/

వాక్ ఇన్స్

బీడీఎల్, హైదరాబాద్‌లో ..

హైదరాబాద్‌లోని భారత్ డైనమిక్స్ లిమిటెడ్ 33 ప్రాజెక్ట్ ఇంజినీర్లు, ప్రాజెక్ట్ ఆఫీసర్, ప్రాజెక్ట్ ట్రేడ్ అసిస్టెంట్ పోస్టుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.
అర్హత: పోస్టును అనుసరించి ఐటీఐ, డిప్లొమా, బీఈ, బీటెక్, బీఎస్సీ ఇంజినీరింగ్, ఎంఈ, ఎంటెక్, ఎంబీఏ, ఎంఎస్‌డబ్ల్యూ, పీజీతో పాటు పని అనుభవం.
వయసు: 28 సంవత్సరాలు మించకూడదు.
ఎంపిక: విద్యార్హత మార్కులు, అనుభవం, ఇంటర్వ్యూ ఆధారంగా.
వాక్-ఇన్-ఇంటర్వ్యూ తేదీలు: 04-03-2023, 05-03-2023.
వేదిక: ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా, సురంజన్ దాస్ రోడ్, ఇంజిన్ డివిజన్ ఎదురుగా, బిన్న మంగళ, న్యూ తిప్పసంద్ర, బెంగళూరు, కర్ణాటక.
వెబ్‌సైట్: https://bdl-india.in/

మంచి మార్కులకు మెలకువలు ఇవిగో!

'సరిగా రాయలేనేమో.. అనుకున్న మార్కులు వస్తాయో..రావో'... పరీక్షల ముందు సాధారణంగా విద్యార్థుల ఆలోచనలన్నీ ఇలాగే సాగుతుంటాయి. అనుమానాలూ వస్తుంటాయి. ముందుగా మిమ్మల్ని మీరు నమ్మితే సమస్యలను సులువుగా అధిగమించొచ్చు. నిజానికి అందరూ ఎక్కువ మార్కులు రావాలనే కోరుకుంటారు. అయితే మనం చేసే ప్రయత్నాలు కూడా అందుకు తగ్గట్టుగానే ఉండాలి. అందుకే ప్రతికూల ఆలోచనలు మన ప్రయత్నాలకు అవరోధం కలిగించకుండా చూసుకోవాలి. సానుకూలంగా ఆలోచిస్తూ ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు సన్నద్ధం కావాలి.

ఏడాది పొడవునా ఎంత శ్రద్ధగా చదివినా పరీక్షల సమయానికి ఎంతోకొంత ఆందోళన సహజం. 'చదివినవన్నీ పరీక్షలో వస్తాయో రావో.. సమయంలోగా అన్నీ రాయగలుగుతామో లేదో... అసలు చదివినవన్నీ గుర్తుంటాయో లేదో'- ఇలా రకరకాల సందేహాలు వస్తుంటాయి. ఇవన్నీ ఒత్తిడికి కారణమవుతూ పరీక్షల్లో సరైన మార్కులు రాకుండా చేస్తాయి. దీనికి ఆస్కారం ఇవ్వకుండా ఎక్కువ మార్కులు తెచ్చుకోవాలంటే కొన్ని కిటుకులు పాటించాలి.

సమయం విలువ

సమయం విలువ తెలుసుకున్నారంటే... సగం విజయం సాధించినట్టే. విద్యా సంవత్సరం ప్రారంభం నుంచీ ఎలా ఉన్నా.. పరీక్షల ముందు అందుబాటులో ఉన్న ఈ కొద్ది సమయం ఎంతో విలువైంది. కాబట్టి ప్రతి నిమిషాన్నీ సద్వినియోగం చేసుకోవడానికే ప్రయత్నించాలి. ఏడాది మొదట్లో చదివిన పాఠ్యాంశాలు ఇప్పుడు పూర్తిగా గుర్తుండకపోవచ్చు. కాబట్టి వాటిని ఒకసారి పునశ్చరణ చేసుకోవడం వల్ల పరీక్షలు బాగా రాయగలుగుతారు. ఇంతకుముందు సరిగా చదవలేదనుకోండి. అదే విషయాన్ని పదేపదే తలుచుకుంటూ ఉంటే ఒత్తిడి పెరుగుతుంది. దాంతో ప్రస్తుత సమయమూ వృథా అవుతుంది. కాబట్టి నిర్ణీత సమయంలోగా కొన్ని పాఠ్యాంశాలను పూర్తిచేయాలనే నియమం పెట్టుకుని చదవాలి. అందుబాటులో ఉన్న ఈ తక్కువ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

అతిగా ఆలోచనలు వద్దు

అనవసర విషయాల గురించి ఎక్కువగా ఆలోచిస్తుంటాం. దాంతో ఒత్తిడి పెరిగిపోతుంది. ఏడాది చివరిలో ఏ విద్యార్థి అయినా పరీక్షలు రాయాల్సిందే. విద్యార్థి జీవితంలో పరీక్షలనేవి ఒక ముఖ్యమైన భాగం. రాయక తప్పని వీటి గురించి అతిగా ఆలోచిస్తే ఒత్తిడి పెరుగుతుంది. విద్యా సంవత్సరంలో అధ్యాపకులు పాఠాలను బోధిస్తారు. విద్యార్థులు వాటిని శ్రద్ధగా విని.. చదువుకుని గుర్తుపెట్టుకుంటారు. ఆ తర్వాత వాటిని పరీక్షల్లో రాస్తారు. అంటే.. విద్యా సంవత్సరంలో పరీక్షలనూ భాగంగానే చూడాలి. పరీక్షలంటే సాధారణంగా కొంత ఒత్తిడి ఉండటం సహజం. కానీ విపరీతమైన ఒత్తిడికి గురైతే.. అది ఆరోగ్యం మీదా ప్రతికూల ప్రభావాన్ని చూపిస్తుంది. అందుకే దృష్టి పరీక్షల మీద కాకుండా. వాటిని ఎంత బాగా రాయగలరనే దానిమీదే కేంద్రీకరించాలి.

పోల్చుకుంటే సమస్యలే

తోటి స్నేహితులు ఎలా సన్నద్ధం అవుతున్నారో తెలుసుకోవాలనుకుంటారు చాలామంది. దీనివల్ల నష్టమేగానీ లాభం ఉండదు. వాళ్లు చదివినన్ని ఛాప్టర్లు మీరు చదివి ఉండకపోవచ్చు. ఇలా వారితో పోల్చుకోవడం వల్ల ఒత్తిడి మరింత పెరుగుతుంది. తక్కువ సమయంలో వారిలా మీరు అన్నీ చదవగలుగుతారో లేదోననే దిగులూ మొదలవుతుంది. సన్నద్ధత విషయంలో ఎవరి బలాలు వారివి. కొన్ని పాఠ్యాంశాలు కొందరికి త్వరగా రావొచ్చు. మరికొందరికి ఆలస్యం కావొచ్చు. కాబట్టి పోల్చుకోవడం మానేసి వీలైనంత మెరుగ్గా సన్నద్ధం కావడమే మంచిది.

గుర్తు చేసుకోవాల్సినవి

విద్యార్థిగా తరగతులకు క్రమం తప్పకుండా హాజరై ఉంటారు. పాఠాలను శ్రద్ధగా విని నోట్సు తయారుచేసుకునే ఉంటారు. లైబ్రరీకి వెళ్లి అదనంగా ఎన్నో కొత్త విషయాలనూ నేర్చుకునే ఉంటారు. బాధ్యతగల విద్యార్థిగా ఈ పనులన్నీ మీరు చేసే ఉంటారు. వీటికి ఒకసారి గుర్తుచేసుకుంటే.. ఈ పనులన్నీ బాగా చేసిన మీరు పరీక్షలనూ బాగా రాయగలరనే నమ్మకం వస్తుంది. అలాగే అనవసర వ్యాపకాలతో గడిపిన సమయాన్ని గుర్తుచేసుకోకపోవడమే మంచిది. అప్పట్లో సమయాన్ని వృథా చేశారనే ఆలోచన.. ఇప్పుడు అనవసరమైన ఒత్తిడికి కారణమవుతుంది. పరీక్షల ముందు మీ ఆలోచనలు ఎప్పుడూ మీలో విశ్వాసాన్ని పెంచడానికి మాత్రమే తోడ్పడాలి.

చిన్న విరామం

ఒక్కోసారి అసలు పుస్తకం తీయాలనిపించదు.. ఒకవేళ తీసినా ఒక్క అక్షరం కూడా చదవాలనిపించదు. ఎంత ప్రయత్నించినా మీ దృష్టి ఎంతకూ చదువు మీదకు మళ్లదు. అలాంటప్పుడు చిన్న విరామం తీసుకోవడమే మంచిది. దీని వల్ల సమయం వృథా అవుతుందనుకోవద్దు. ఇలాంటప్పుడు కాసేపు అలా ఆరుబయట నడవడం.. ఇష్టమైన ఆటలు ఆడటం.. బాగా నచ్చే పాటలను వినడం.. లాంటివి చేయాలి. ముఖ్యంగా స్ఫూర్తిదాయక గీతాలను వినడం వల్ల ప్రేరణ పొంది.. ఇష్టంగా చదువుతారు. ఇలా సేదతీరితే తేడా మీకే తెలుస్తుంది.

పునశ్చరణ ప్రణాళిక

చదవడానికి సాధారణంగా ప్రణాళిక వేసుకుంటారు కదా. సరిగ్గా అలాగే పునశ్చరణ (రివిజన్)కూ తగిన ప్రణాళిక ఉండాలంటున్నారు నిపుణులు. నేర్చుకోవటం ఎంత ముఖ్యమో పునశ్చరణ కూడా అంతే ముఖ్యం. దీన్ని నిర్లక్ష్యం చేస్తే విలువైన మార్కులను కోల్పోవాల్సివస్తుంది. ఏ రోజు ఏ సబ్జెక్టులను పునశ్చరణ చేసుకోవాలో స్పష్టంగా టైమ్‌టేబుల్ వేసుకోవాలి. దాన్ని పాటించాలి. అలాగే ప్రతి గంటకూ పది నిమిషాలపాటు విరామం తీసుకోవడం మంచిదే. దీనివల్ల పునరుత్తేజాన్ని పొంది పాఠ్యాంశాలను ఆసక్తిగా చదవగలుగుతారు.

నేర్చుకోవటం ఎంత ముఖ్యమో పునశ్చరణ కూడా అంతే ముఖ్యం. దీన్ని నిర్లక్ష్యం చేస్తే విలువైన మార్కులను కోల్పోవాల్సివస్తుంది.

ఏ రోజు ఏ సబ్జెక్టులను పునశ్చరణ చేసుకోవాలో స్పష్టంగా టైమ్ టేబుల్ వేసుకోవాలి. దాన్ని పాటించాలి.

స్మార్ట్‌ఫోన్లకు దూరంగా

చదివేటప్పుడు ఫోన్‌ను పక్కన కాకుండా మరో గదిలో పెట్టుకోవడమే మంచిది. నోటిఫికేషన్లు వస్తే మీ దృష్టి ఫోన్ మీదకు మళ్లుతుంది. స్నేహితులు ఫోన్ చేసినా.. సందేశాలు పంపినా చదవడం మానేసి వాటి గురించే ఆలోచించడం మొదలుపెడతారు. అలాగే మీకు పరీక్షలు జరిగే తేదీల్లోనే స్నేహితులందరికీ జరగవు కదా. కొన్నిసార్లు వాళ్లు ఫొటోలు అప్‌లోడ్ చేస్తారు, విహార యాత్రల అనుభవాలతో వీడియోలూ పంపుతుంటారు. ఇవన్నీ మీ ఏకాగ్రతకు భంగం కలిగించొచ్చు. కాబట్టి స్మార్ట్‌ఫోన్‌కు వీలైనంత దూరంగా ఉండటమే మంచిది. అలాగే చదువుకునేటప్పుడు అంతరాయం కలిగించొద్దని కుటుంబ సభ్యులకూ ఒక మాట చెప్పి ఉంచితే మంచిది.

వ్యాయామం ఆపొద్దు

శారీరక వ్యాయామం పరీక్షల ముందు కూడా కొనసాగించొచ్చు. దీంతో ఒత్తిడి నుంచి ఉపశమనం పొందడంతోపాటు మానసికంగా ప్రశాంతంగా ఉండగలుగుతారు. పరీక్షల ఒత్తిడితో ఏదో ఒకటి తినటం కాకుండా పోషకాహారం తీసుకోవాలి. అలాగే నిద్రకు కేటాయించే సమయాన్నీ కుదించి.. దాన్ని కూడా చదవడానికే వాడాలని తాపత్రయపడకూడదు. తగినంత విశ్రాంతి తీసుకుంటేనే ఏకాగ్రతతో చదవగలుగుతారు. అప్పుడే మంచి మార్కులు వస్తాయి.

సానుకూల ఆలోచనలు

కష్టపడకుండా అత్యుత్తమ ఫలితాలను పొందాలని మీరు కోరుకోవడం లేదు. నిజాయతీగా కష్టపడిన తర్వాతే ఫలితాన్ని ఆశిస్తున్నారు. కాబట్టి ఫలితాలూ సానుకూలంగానే ఉంటాయి. సానుకూల ఆలోచనల వల్ల పరీక్షలు రాయటానికి అవసరమయ్యే ఆత్మ విశ్వాసమూ పెరుగుతుంది.

ఉపయోగపడే యాప్స్!

పరీక్షల సందర్భంగా ఎదురయ్యే ఆందోళన, ఒత్తిడుల నుంచి ఉపశమనం పొందటానికి కొన్ని యాప్స్ సహాయపడతాయి.

బ్రీత్2రిలాక్స్: ఈ ఉచిత యాప్‌ను కళాశాల విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రూపొందించారు. డౌన్‌లోడ్ చేసుకుని.. దీంట్లో సూచించిన విధంగా శ్వాస సంబంధ వ్యాయామాలు చేయాలి. దీర్ఘంగా శ్వాస తీసుకుని వదిలినప్పుడు గుండె కొట్టుకునే వేగాన్ని కొలుస్తారు. ప్రతి సెషన్‌లోని ఫలితాలను భద్రపరిచే రికార్డును నిర్వహిస్తారు. దీని ద్వారా శ్వాస వ్యాయామాల పనితీరును పరీక్షించుకోవచ్చు.

మైండ్‌షిఫ్ట్: దీన్ని ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. కొన్ని రకాల భయాలు, ఆపదలు రాబోతున్నాయని ముందుగానే ఊహించుకుని ఒత్తిడికి గురికావడం, ఎదుటివాళ్లు ఏమనుకుంటారోనని భయపడటం వీటన్నింటికీ దీంట్లో పరిష్కారాలను సూచించారు. ఆలోచనలను రికార్డు చేయడం ద్వారా ఒత్తిడికి గురిచేసే అంశాలను గుర్తించే వెసులుబాటు ఉంది. ఈ యాప్‌లో ఆడియో రికార్డింగ్‌ల లైబ్రరీ కూడా అందుబాటులో ఉంటుంది.

సాన్‌వెల్లో: మానసిక ఆరోగ్య మార్గాలూ, ధ్యానానికి సంబంధించిన మార్గదర్శకాలనూ దీంట్లో పొందుపరిచారు. ఒత్తిడిని తగ్గించుకుని, విశ్వాసాన్ని పెంచుకునే చిట్కాలూ అందుబాటులో ఉంటాయి. గుండె కొట్టుకునే వేగాన్ని రికార్డు చేసే మానిటర్ ఉంటుంది. ఈ యాప్‌ను ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. కొన్ని ప్రత్యేక ఫీచర్లకు మాత్రం నామమాత్రపు ఫీజు చెల్లించాలి.

సెల్ఫ్‌హెల్ప్ ఫర్ యాంగ్జైటీ మేనేజ్‌మెంట్: ఈ అప్లికేషన్‌ను యూనివర్సిటీ ఆఫ్ వెస్ట్ ఆఫ్ ఇంగ్లండ్‌కు చెందిన పరిశోధకులు రూపొందించారు. దీన్ని గూగుల్, ఆపిల్ ప్లేస్టోర్‌ల నుంచి ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఇది ఒత్తిడిని తగ్గించుకునే మార్గాలను తెలియజేస్తుంది. దీంట్లో అందుబాటులో ఉండే జర్నల్‌లో రోజు మొత్తంలో ఒత్తిడి స్థాయిలను రికార్డు చేసుకోవచ్చు. దీనిద్వారా ఏయే సందర్భాల్లో ఎక్కువగా ఆందోళనకు గురవుతున్నారో సులువుగా తెలుసుకోవచ్చు.

వర్రీవాచ్: ఈ యాప్‌ను కళాశాల విద్యార్థుల మానసిక ఆరోగ్యం కోసం రూపొందించారు. తక్కువ ఫీజుతో యాప్ స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. రోజు మొత్తంలో ఒత్తిడికి గురైన సందర్భాలను, అనుభవాలను దీంట్లో రాసుకోవచ్చు. వీటి ద్వారా ఒత్తిడికి అసలు కారణాలను గుర్తిస్తారు. ఈ యాప్ మరో ప్రత్యేకత ఏమిటంటే.. ఇది ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో కూడా పనిచేస్తుంది.

హ్యాపీఫై: దీంట్లో కొన్ని గేమ్స్, యాక్టివిటీస్ ఉంటాయి. స్మార్ట్‌ఫోన్లు, ట్యాబ్లెట్స్, డెస్క్‌టాప్స్, ల్యాప్‌టాప్స్, కంప్యూటర్ వేదికగా దీన్ని ఉపయోగించుకోవచ్చు. యాప్‌లోని వివిధ ఆటల ద్వారా వినియోగదార్లు పొందిన ఆనందాన్ని కొలుస్తారు. నాలుగు వారాలపాటు వీటిని ఆడిన తర్వాత 80 శాతం మందిలో మూడ్ మెరుగైనట్టు గుర్తించారు. దీన్ని వాడటానికి ముందు కొన్ని సంక్షిప్త సర్వే ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలి. సబ్‌స్క్రైబ్ చేసుకుని ఈ యాప్ సేవలను ఉపయోగించుకోవచ్చు.

నిట్ జలంధర్‌లో నాన్-ఫ్యాకల్టీ పోస్టులు

పంజాబ్‌లోని జలంధర్‌లో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వివిధ నాన్- ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. టెక్స్‌టైల్ టెక్నాలజీ, సివిల్ ఇంజినీరింగ్, బయోటెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్, కెమికల్ ఇంజినీరింగ్ మొదలైన విభాగాల్లో 105 ఖాళీలు ఉన్నాయి. అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయాలి.

టెక్నికల్ అసిస్టెంట్ 23, ఎస్ఏఎస్ అసిస్టెంట్ 1, జూనియర్ ఇంజినీర్ 3, సీనియర్ స్టెనోగ్రాఫర్ 2, స్టెనోగ్రాఫర్ 2, సీనియర్ అసిస్టెంట్ 6, సీనియర్ టెక్నీషియన్ 13, టెక్నీషియన్ 26, జూనియర్ అసిస్టెంట్ 13, ఆఫీస్ అటెండెంట్ 16 పోస్టులు ఉన్నాయి. మొత్తం 105 ఖాళీల్లో అన్‌రిజర్వుడ్-58, ఓబీసీ-25, ఎస్సీ-11, ఎస్టీ-4, ఈడబ్ల్యూఎస్-7 కేటాయించారు.

అర్హతలు:

1. సీనియర్ అసిస్టెంట్ పోస్టుకు 10+2 పాసై, కంప్యూటర్ పైన నిమిషానికి 35 పదాలను టైప్ చేయగలగాలి. కంప్యూటర్ వర్డ్ ప్రాసెసింగ్, స్ప్రెడ్‌షీట్ నైపుణ్యం ఉండాలి. డిగ్రీ చదివి, కంప్యూటర్, స్టెనోగ్రఫీ నైపుణ్యాలు ఉన్నవారికి ప్రాధాన్యమిస్తారు. వయసు 33 సంవత్సరాలు మించకూడదు.

ఎంపిక: 1. సీనియర్ అసిస్టెంట్ పోస్టు ఎంపిక మూడు స్టేజిల్లో ఉంటుంది. స్టేజ్-1లోని స్క్రీనింగ్ టెస్ట్‌లో 75 ప్రశ్నలు ఉంటాయి. ప్రతి ప్రశ్నకు ఒక మార్కు.. తప్పు సమాధానానికి 1/4 వంతు మార్కును తగ్గిస్తారు. దీంట్లో
జనరల్ ఇంగ్లిష్: టెన్సెస్, యాక్టివ్ అండ్ పాసివ్, డైరెక్ట్ అండ్ ఇన్‌డైరెక్ట్ స్పీచ్, పంక్చువేషన్, కరెక్షన్ ఆఫ్ సెంటెన్సెస్, వన్ వర్డ్ సబ్‌స్టిట్యూట్స్, మోడల్స్, ఆర్టికల్స్, క్లాజెస్, సినానిమ్స్, యాంటనిమ్స్, ఇడియమ్స్, ఫ్రేజెస్ ఉంటాయి.
న్యూమరికల్ ఆప్టిట్యూడ్-అరిథ్‌మెటిక్: సింప్లిఫికేషన్ ఆఫ్ ఫ్రాక్షన్స్, సింపుల్ అండ్ కాంపౌండ్ ఇంటరెస్ట్, ప్రాఫిట్ అండ్ లాస్, పర్సంటేస్, యావరేజెస్, నంబర్ సిస్టమ్, టైమ్ అండ్ వర్క్, ప్రాబ్లమ్స్ ఆన్ ట్రెయిన్స్, క్యాలెండర్, ఏరియా, ప్రాబ్లమ్స్ ఆన్ నంబర్స్, స్క్వేర్ రూట్, క్యూబ్ రూట్, టైమ్ అండ్ డిస్టెన్స్‌ల నుంచి ప్రశ్నలు ఇస్తారు.
రీజనింగ్ అండ్ డేటా ఇంటర్‌ప్రెటేషన్: నంబర్ సిరీస్ కాంపిలేషన్, మిస్సింగ్ నంబర్ ఫైండింగ్, పాట్రన్ సిరీస్, డైరెక్షన్ సెన్స్ టెస్ట్, క్లాసిఫికేషన్, మిస్సింగ్ క్యారెక్టర్ ఫైండింగ్, ఆడ్‌మేన్ అవుట్, బ్లడ్ రిలేషన్స్, ఎనాలజి, కోడింగ్ అండ్ డికోడింగ్, లెటర్ అండ్ సింబల్ సిరీస్, వెర్బల్ రీజనింగ్, స్టేట్‌మెంట్ అండ్ కన్‌క్లూజన్స్, లెటర్ అండ్ సింబల్ సిరీస్, లాజికల్ ప్రాబ్లమ్స్, అరిథ్‌మెటిక్ రీజనింగ్, లాజికల్ సీక్వెన్స్ ఆఫ్ వర్డ్స్, ఫైచార్ట్ అండ్ బార్.. మొదలైన అంశాల నుంచి ప్రశ్నలు ఇస్తారు.

✪ స్టేజ్-2 స్కిల్ టెస్ట్‌లో భాగంగా టైపింగ్ స్పీడ్ టెస్ట్ ఉంటుంది. నిమిషానికి 35 ఇంగ్లిష్ లేదా హిందీ పదాలను కంప్యూటర్‌పైన టైప్ చేయగలగాలి. దీంట్లో అర్హత సాధించిన వాళ్లను స్టేజ్-3కి ఎంపికచేస్తారు.

✪ స్టేజ్-3లో 100 మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలు ఉంటాయి. ఒక్కో ప్రశ్నకు ఒక మార్కు ఉంటుంది. తప్పు సమాధానానికి 1/4 మార్కు తగ్గిస్తారు. దీంట్లో అర్హత సాధించాలంటే.. అన్‌రిజర్వుడ్ అభ్యర్థులకు 30 శాతం. ఈడబ్ల్యూఎస్. ఓబీసీలు 27 శాతం, ఎస్సీ, ఎస్టీ 20 శాతం, పీడబ్ల్యూడీ 15 శాతం మార్కులు సాధించాలి. దీంట్లో సాధించిన మార్కుల ఆధారంగానే అభ్యర్థుల తుది ఎంపిక ఆధారపడుతుంది.

రాత పరీక్షలో: జనరల్ ఇంగ్లిష్, జనరల్ హిందీ, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, రీజనింగ్, జనరల్ నాలెడ్జ్ అండ్ కరెంట్ అఫైర్స్, అప్లికేషన్స్ ఆఫ్ కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ ఎంఎస్‌వర్డ్, ఎక్సెల్, పవర్ పాయింట్, ట్యాలీ మొదలైన అంశాల నుంచి ప్రశ్నలు ఇస్తారు. ఇంటర్నెట్, ఈమెయిల్, ఆఫీస్ ప్రొసీజర్ సర్వీస్ మేటర్స్, లీవ్, పర్చేస్ ఎల్‌టీసీ, ఇతర ప్రభుత్వ నిబంధనలకు సంబంధించిన ప్రశ్నలు ఇస్తారు.

✪ జూనియర్ ఇంజినీర్, ఎస్ఏఎస్ అసిస్టెంట్ పోస్టులకు గరిష్ఠ వయసు 30 సంవత్సరాలు.

✪ జూనియర్ ఇంజినీర్ పోస్టుకు సివిల్/ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ బీఈ/ బీటెక్ ఫస్ట్‌క్లాస్‌లో పాసవ్వాలి. లేదా సివిల్/ఎలక్ట్రికల్‌లో ఫస్ట్‌క్లాస్ డిప్లొమా ఉండాలి.

✪ ఎస్ఏఎస్ అసిస్టెంట్ పోస్టుకు ఫిజికల్ ఎడ్యుకేషన్ డిగ్రీ ఫస్ట్‌క్లాస్‌లో పాసవ్వాలి.

✪ మూడు దశల్లో పరీక్షలు నిర్వహించి అభ్యర్థులను ఎంపికచేస్తారు.

✪ రాత పరీక్ష తేదీనీ, ఉద్యోగ నియామకాలకు సంబంధించిన తాజా సమాచారాన్ని ఎప్పటికప్పుడు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచుతారు.

DR. B.R. AMBEDKAR NATIONAL INSTITUTE OF TECHNOLOGY JALANDHAR
सरस्वती नमस्तुभ्यं

ముఖ్యాంశాలు

- ఒకటి కంటే ఎక్కువ పోస్టులకు దరఖాస్తు చేయాలనుకుంటే.. వేర్వేరుగా దరఖాస్తులు పంపాలి.
- **దరఖాస్తు ఫీజు:** రూ.1000 ఎస్సీ/ఎస్టీ/పీడబ్ల్యూడీ/మహిళా అభ్యర్థులకు రూ.500.

చివరి తేదీ: 01.03.2023
వెబ్‌సైట్:www.nitj.ac.in/

ప్రభుత్వ ఉద్యోగాలు

ఎన్ఐఏఎం, జైపుర్‌లో ఫ్యాకల్టీ

రాజస్థాన్ రాష్ట్రం జైపుర్‌లోని చౌధరీ చరణ్‌సింగ్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ మార్కెటింగ్ (ఎన్ఐఏఎం) 8 ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
★ **ప్రొఫెసర్ (మార్కెటింగ్ మేనేజ్‌మెంట్):** 2
★ **అసోసియేట్ ప్రొఫెసర్ (ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్):** 1
★ అసిస్టెంట్ ప్రొఫెసర్(అగ్రిబిజినెస్ మేనేజ్‌మెంట్, ఆపరేషనల్ మేనేజ్‌మెంట్, జనరల్ మేనేజ్‌మెంట్, హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెం